**విద్యార్థికి సూచనలు :**

1) ఇది ప్రశ్న – జవాబు పత్రం.
2) ప్రతి ప్రశ్నక్రింద జవాబు వ్రాయడానికి ఖాళీ ఇవ్వబడినది. ఆ ఖాళీలోనే సమాధానం వ్రాయవలసి ఉంటుంది.
3) ఈ ప్రశ్నా పత్రంలో 56 ప్రశ్నలున్నాయి.
4) జవాబులను పెన్సిల్‌తో వ్రాయరాదు. పెన్సిల్‌తో వ్రాసిన సమాధాన పత్రాలు దిద్దబడవు (అయితే గ్రాఫ్‌లకు, చిత్రాలకు, మేప్‌లకు మినహాయింపు ఉంది).
5) ప్రత్యామ్నాయ జవాబులు, ఖాళీల పూరింపు, జతపర్చడాలలో దిద్దివేతలు, కొట్టివేతలు, గుర్తులు పెట్టడాలు వంటివి చేయరాదు. ఆ విధంగా చేసిన ప్రశ్నలు దిద్దబడవు.

---

**I.** ప్రతి ప్రశ్నకు 4 ప్రత్యామ్నాయాలు ఇవ్వబడినవి. వాటిలో ఒకటి మాత్రమే సరియైన సమాధానం. వాటిలో సరియైన సమాధానాన్ని ఎంచుకొని, ఆ సమాధానంను క్రిందనిచ్చిన ఖాళీలో వ్రాయండి. **[15 x 1 = 15]**

1. దున్నే వాడిదే భూమి అని గుర్తించిన రెవెన్యూ వ్యవస్థ ________________.
   a) రైత్వారి వ్యవస్థ.
   b) చౌతాయి వ్యవస్థ.
   c) జమీందారీ వ్యవస్థ.
   d) శాశ్వత రెవెన్యూ తీర్పు వ్యవస్థ.

2. రాజ్యాంగ నిర్మాణ చరిత్రలో 1853 చార్టర్ యాక్ట్‌ను ఒక మైలు రాయిగా భావించడానికి గల కారణం __________.
   a) సివిల్ సర్వీస్‌లకు పోటీ పరీక్షలను ప్రవేశపెట్టటం.
   b) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌కు ఒక న్యాయ సభ్యుని చేర్చడం.
   c) కుల ప్రాతిపదికన ఒక ప్రత్యేక నియోజకవర్గాన్ని ఏర్పరచడం.
   d) మంచి ఫలితాన్ని ఇచ్చే ఒక శాసన మండలిని ఏర్పాటు చేయడం.

3. ఈ క్రింది వానిలో దేనిని ఏర్పాటు చేయడం ద్వారా కర్ణాటకలోని అంకోలాకు మంచిపేరు వచ్చింది __________.
   a) సారాయి దుకాణాలకు వ్యతిరేకంగా పికెటింగ్ నిర్వహించడం.
   b) అడవిలో సత్యాగ్రహం చేయడం.
   c) ఉప్పు సత్యాగ్రహం చేయడం.
   d) ధ్వజ సత్యాగ్రహం చేయడం.

4. సర్దార్ పటేల్ రాజ భరణాల (privy purse) ప్రవేశ కార్యక్రమం నిర్వహించకుండా ఉండి ఉంటే __________.

   a) భారతదేశం ఐక్యము అయి ఉండేది కాదు.

   b) ఇంగ్లీషు వారు మనకు స్వతంత్రం ఇచ్చి ఉండే వారు కాదు.

   c) కాశ్మీర్ వేరుగా ఉండేది.

   d) హైదరాబాద్ నిజామ్ లొంగిపోయి ఉండేవాడు కాదు.

5. 1966లో చైనాలో మొదలుపెట్టిన సాంస్కృతిక విప్లవం ఉద్దేశం __________.

   a) మంచూరియా నుండి జపనీయులను తరిమికొట్టడం.

   b) మంచు పరిపాలనను అంతమొందించడం.

   c) బౌద్ధుల ఆరామాలను కూల్చడం, మతాన్ని విశ్వసించే వారిని అంతమొందించడం.

   d) ప్రజాస్వామ్యాన్ని స్థాపించడం.

6. హిరోషిమా, నాగసాకిలపై అమెరికా బాంబులను వేయకుండి ఉంటే __________.

   a) రెండవ ప్రపంచయుద్ధం జరిగి ఉండేదికాదు.

   b) జపాన్ రెండవ ప్రపంచయుద్ధంలో ప్రవేశించి ఉండేది కాదు.

   c) జపాన్ బేషరతుగా లొంగిపోయి ఉండేదికాదు.

   d) జర్మనీ లొంగిపోయి ఉండేది కాదు.

7. రాజ్యాంగంలోని 93వ సవరణ ప్రకారం క్రిందివానిలో ప్రాథమిక హక్కుగా ప్రకటించబడినదేది __________.

   a) సాంస్కృతిక హక్కు.  b) మతపరమైన హక్కు.

   c) సమానత్వపు హక్కు.  d) విద్యాహక్కు.

8. ప్రస్తుతం భారతదేశంను పట్టిపీడిస్తున్న మిక్కిలి చెడ్డ సమస్య __________.

   a) ఉగ్రవాదం.  b) కులతత్వం.

   c) మతతత్వం.  d) అవిద్య.

9. చరిత్ర తిరగేస్తే మానవుడు ఎల్లప్పుడు తన హక్కుల గురించి పోరాడుతూనే ఉన్నాడు, ఎందుకంటే మానవ హక్కులు ఈ క్రింది వాని కొరకు తప్పనిసరి __________.
   a) సంఘాన్ని స్థాపించుట కొరకు.
   b) రాజ్యాన్ని స్థాపించుట కొరకు.
   c) ఒక వ్యక్తి సర్వతోముఖాభివృద్ధి కొరకు.
   d) జాతులను, సంస్కృతులను రక్షించుటకొరకు.

10. నైరుతి రుతుపవనాలు అక్టోబర్ మొదట్లోనే ఆగిపోవడానికి గల కారణం __________.
   a) ఉష్ణోగ్రత పెరగడం, పీడనం తగ్గడం.
   b) ఉష్ణోగ్రత తగ్గడం, పీడనం పెరగడం.
   c) ఉష్ణోగ్రత, పీడనం రెండూ తగ్గడం.
   d) ఉష్ణోగ్రత, పీడనాలు రెండూ పెరగడం.

11. మాన్‌గ్రూవ్ అడవులలో వేళాడే వేర్లు (pendent rooted) గల వృక్షాలకు మంచి ఉదాహరణ __________.
   a) గంధం చెట్లు.
   b) టేకు చెట్లు.
   c) మర్రి చెట్లు.
   d) మామిడి చెట్లు.

12. మన దేశంలో మొట్టమొదటి కాగితపు తయారీ పరిశ్రమ ఎక్కడ నిర్మించారు?
   a) కోల్‌కత్తా దగ్గరి బాలి.
   b) కోల్‌కత్తా దగ్గరి రిష్రా.
   c) మధ్యప్రదేశ్ నందలి నీపానగర్.
   d) కర్ణాటకలోని భద్రావతి.

13. సరుకులను తయారు చేసి ఎగుమతి చేసే సంస్థలకు గ్యారంటీలనిచ్చే బ్యాంక్ __________.
   a) రిజర్వు బ్యాంక్.
   b) అపెక్స్ బ్యాంక్.
   c) స్టేట్ బ్యాంక్.
   d) ఎగ్జిమ్ బ్యాంక్.

14. జాతీయ చిన్నతరహా పరిశ్రమల సంస్థ ఎందుకు స్థాపించబడినది?
   a) సంస్థాగత సహాయం చేయడానికి.
   b) సాంకేతిక సహాయం కొరకు.
   c) ఆర్థిక సహాయం అందించడానికి.
   d) పరిశోధన మరియు ట్రైనింగ్‌లో సహాయపడడానికి.

15. చక్కెర పరిశ్రమను ముడి సరుకు మీద ఆధారపడిన పరిశ్రమగా భావించవచ్చు, ఎందుకంటే చెరకు __________.
   a) నిల్వ ఉంటే చెడిపోయే, బరువు కోల్పోయే పదార్థం కాబట్టి.
   b) నిల్వ ఉంచి వాడుకోవచ్చు కాబట్టి.
   c) బెల్లం తయారీకి కూడా వాడొచ్చు కాబట్టి.
   d) భారతదేశంలో కొద్ది ప్రాంతాలలోనే దీన్ని పండించవచ్చు కాబట్టి.

**II.** సరియైన పదాలను ఎంచుకొని ఖాళీలను పూరించండి. **[5 x 1 = 5]**

16. స్టాలిన్ ప్రైవేట్ రంగంలో వ్యవసాయాన్ని ఆపి ______________________ ను ప్రవేశపెట్టాడు.

17. ఒబొటె నాయకత్వంలో 1963లో స్వరాజ్యాన్ని సాధించిన దేశం ______________________ .

18. సెలవులలో చిన్న పిల్లలను స్కూల్‌కు ఆకర్షింప జేయడానికి ప్రవేశపెట్టిన పథకం ______________________ .

19. జాతీయ అటవీ విధానాన్ని ఏ సంవత్సరంలో ప్రవేశపెట్టారు?

20. వెట్టిచాకిరీ వ్యవస్థను నిషేధించిన సంవత్సరం ______________________ .

**III.** 21. A లిస్ట్‌లోని పదాలకు B లిస్ట్‌లోని సరియైన పదాలతో జతచేసి ఇచ్చిన స్థలంలో జవాబులను వ్రాయండి. **[5 x 1 = 5]**

| A | B | జవాబులు |
|---|---|---|
| i) బెంగుళూర్, మైసూర్ రైల్వేలైన్ | a) 1909 AD | |
| ii) బాసియన్ ట్రీటీ | b) 1784 AD | |
| iii) సాల్‌బాయి ట్రీటీ | c) 1773 AD | |
| iv) రిజర్వు బ్యాంక్ స్థాపించబడింది. | d) 1935 AD | |
| v) సుప్రీంకోర్టు స్థాపించబడింది. | e) 1882 AD | |
| | f) 1802 AD | |
| | g) 1782 AD | |
| | h) 1799 AD | |

**IV.** క్రిందివానికి ఒక వాక్యములో జవాబునిమ్ము. **[9 x 1 = 9]**

22. 24 పరగణాలను బ్రిటీష్‌వారికి జమీందారీ హక్కులను కట్టబెట్టినదెవరు?

23. ఇండియాలో థియొసాఫికల్ సొసైటీని స్థాపించినదెవరు?

24. వీటోపవర్ అనగానేమి?

25. అమెరికా గాంధీగా పేరుగాంచినదెవరు?

26. అమెరికా రెండవ ప్రపంచయుద్ధంలో ఎందుకు ప్రవేశించింది?

27. SAARC ను ఎందుకు స్థాపించారు?

28. మామిడి చినుకులు (mango showers) అనగానేమి?

29. తవ్వకం (dredging) అనగానేమి?

30. సంక్షేమరాజ్యం అనగానేమి?

**V.** క్రింది వానికి రెండు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **[16 x 2 = 32]**

31. ఉమ్మడి భారతదేశంలో జునాగడ్ ఏవిధంగా విలీనమైనది?

32. UNO ఉద్దేశాలను ఏవైనా రెండింటిని పేర్కొనండి.

33. చిక్కదేవరాజ వడయార్‌ను సాహిత్య పోషకుడు అని ఎందుకంటారు?

34. 19వ శతాబ్దంలో ఇండియాలో సాంఘిక సంస్కరణ ఉద్యమం ఎందుకు మొదలయ్యింది?

35. నానాజాతి సమితి (league of nations) తన విధానాలను అన్ని దేశాలు అనుసరించేటట్లు చేయలేకపోవడానికి కారణమేమి?

36. కెన్యా స్వతంత్ర రిపబ్లిక్ ఎలా అయ్యింది?

37. స్మగ్లింగ్‌ను నిరోధించడానికి భారత్ తీసుకొన్న చర్యలేమిటి?

38. UNO లో 'ట్రస్టీషిప్ కౌన్సిల్' ను ఎందుకు ఏర్పాటు చేశారు?

39. ఇంగ్లండ్‌లో జరిగిన పారిశ్రామిక విప్లవం భారతదేశంలో నిరుద్యోగం పెంచింది, ఏవిధంగా?

40. "కిట్టూరు రాణి చెన్నమ్మను, కర్ణాటక ప్రజలు ఎప్పుడూ గుర్తుంచుకోవాల్సిందే" ఎందుకని?

41. మైకా యొక్క ప్రాముఖ్యత ఏమి?

42. ఉత్తర భారత్‌లోని నదులకు, దక్షిణ భారత్‌లోని నదులకు తేడాలను వ్రాయండి.

43. భారతదేశంలో రోడ్డు మార్గాలకు ఉన్న ప్రాముఖ్యత ఏమి?

44. 'సిమెంట్ వినియోగాన్ని దేశ ప్రగతికి ప్రాతిపదికగా చెప్పుకోవచ్చు'- ఏవిధంగా?

45. కుటీర పరిశ్రమలు, చిన్న తరహా పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యలు నాల్గింటిని తెలపండి.

46. 3వ పంచవర్ష ప్రణాళిక, దానికి నిర్దేశించిన ఏ లక్ష్యాన్ని సాధించలేకపోయింది, ఎందుకని?

**VI.** క్రింది వానికి 6 వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. **[6 x 3 = 18]**

47. ఫ్రెంచ్‌వారు, ఇండియాలో తమ సామ్రాజ్యాన్ని స్థాపించ లేకపోయారు, ఎందుకని?

48. మొట్టమొదటి భారత స్వాతంత్ర్య సమరం ఫలితాలేమిటి?

49. మహిళా సంక్షేమం కొరకు ప్రభుత్వం తీసుకొనే అభివృద్ధి కార్యక్రమాలను వ్రాయండి.

50. భూమి కోతకు గురికాకుండా ఏవిధంగా నియంత్రించవచ్చు?

51. పాతకాలపు జీవనాధార వ్యవసాయానికి, ఇప్పటి మిశ్రమ పంటల వ్యవసాయానికి ఉన్న తేడాలు వ్రాయండి.

52. చెల్లింపుల సమతౌల్యంలో ప్రతికూలతలను మనం ఎందుకు ఎదుర్కొంటున్నాము?

**VII.** క్రింది వానికి 8 వాక్యాలలో సమాధానం వ్రాయండి. **[3 x 4 = 12]**

53. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో బాలగంగాధర్ తిలక్ పోషించిన పాత్రను వివరించండి.

54. భారతదేశ ఆర్థిక పురోగతిలో వ్యవసాయం ప్రముఖ పాత్రను పోషిస్తుందని నీవు ఎలా చెప్పగలవు?

55. ''అనేక సందర్భాలలో పెద్దయుద్ధాలను నివారించడంలో UNO సఫలీకృతమైంది'' - ఆధారాలతో వివరించు.

**VIII.** 56. ఇండియా పటం గీసి క్రిందివానిని గుర్తించండి. **[1 + 3 = 4]**

a) మన్నార్ గల్ఫ్.

b) పంపాసాగర్.

c) అగర్తల.

అంధ విద్యార్థుల కొరకు వేరొక ప్రశ్నను క్రిందనీయడం జరిగింది.

భారత ప్రజల జీవితాలలో హిమాలయ పర్వతాల ముఖ్యపాత్రను వివరించండి.